3. సూక్ష్మజీవుల ప్రపంచం

1. కంటికి కనిపించని జీవులనేమంటారు?

జ. సూక్ష్మజీవులు

2. సూక్ష్మజీవులను దేని ద్వారా మాత్రమే చూడొచ్చు?

జ. ఎలక్ట్రాన్ మైక్రోస్కోపు

3. సూక్ష్మజీవుల ఉనికిని కనుగొన్న శాస్త్రవేత్త ?

జ. ఆంటోనివాన్ ల్యూవెన్‌హాక్ (1674)

4. సూక్ష్మజీవుల అధ్యయనం?

జ. మైక్రోబయాలజీ

5. కేంద్రకం లేని సూక్ష్మజీవులనేమంటారు?

జ. కేంద్రకపూర్వ జీవులు లేదా ప్రోకారియోట్స్

6. కేంద్రకం ఉన్న సూక్ష్మజీవులనేమంటారు?

జ. నిజకేంద్రక జీవులు లేదా యూకారియోట్స్

7. అహారం కోసం ఇతర జీవులపై ఆధారపడే జీవులు?

జ. పరపోషకాలు

వైరస్‌లు

8. వైరస్‌ల గురించి అధ్యయనం చేసే శాస్త్రం?

జ. వైరాలజీ

9. వైరస్‌లను చూడడానికి ఉపయోగించేది?

జ. ఎలక్ట్రాన్ మైక్రోస్కోప్

10. వైరస్ అంటే ?

జ. ద్రవస్థితిలో ఉన్న విషం.

11. వైరస్‌లను కనుగొన్న శాస్త్రవేత్త?

జ. ఐవానో విస్కి

12. వైరస్‌ల జన్యుపదార్థాన్ని చుట్టి ఉన్న కవచం దేనితో తయారై ఉంటుంది?

జ. ప్రోటీన్

13. పరాన్న జీవులకు ఆశ్రయాన్ని ఇచ్చే కణాలు?

జ. అతిధేయి కణం

14. అతిధేయి కణం లోపల నివసించే జీవి?

జ. పరాన్నజీవి

15. అతిధేయి కణం వెలుపల ప్రత్యుత్పత్తి జరుపలేని సూక్ష్మజీవులు ?

జ. వైరస్‌లు

16. అతిధేయి కణం బయట ఉన్నపుడు వైరస్‌లు ఎలా కనిపిస్తాయి?

జ. లవణ స్ఫటికంలాగా

17. వైరస్‌లు అతిధేయి కణత్వచాన్ని దేని సహాయంతో కరిగిస్తాయి?

జ. లైసోజైమ్ ఎంజైం ద్వారా

18. వైరస్‌లో ప్రొటీన్‌తో నిర్మితమైన తొడుగు?

జ. క్యాప్సిడ్

19. వైరస్‌లలో ఉండే జన్యు పదార్థం?

జ. RNA (మొక్కల్లో) DNA (జంతువుల్లో)

20. బాక్టీరియాపై దాడిచేసే వైరస్‌లు?

జ. బ్యాక్టీరియోఫేజ్‌లు

21. మొక్కలపై దాడిచేసే వైరస్‌లు?

జ. ఫైటోఫేజ్‌లు

23. జంతువులపై దాడిచేసే వైరస్‌లు?

జ. జూ ఫేజ్‌లు

24. దండాకారంలో ఉండే వైరస్‌లు?

జ. పొగాకు మోజాయిక్ వైరస్

25. వైరస్ వల్ల మానవుల్లో కలిగే వ్యాధులు?

జ. తట్టు,చిన్న అమ్మవారు, గవదబిళ్ళలు, పోలియో, ఎయిడ్స్, జలుబు

బ్యాక్టీరియా

26. బ్యాక్టీరియాల అధ్యయనాన్ని ఏమంటారు?

జ. బ్యాక్టీరియాలజీ

27. బ్యాక్టీరియాను కనుగొన్న శాస్త్రవేత్త ?

జ. అంటోనివాన్ ల్యూవెన్‌హాక్

28. బ్యాక్టీరియన్ అంటే ?

జ. పుడక అని అర్థం

29. మానవుని పేగులో సహజీవనం చేసే బ్యాక్టీరియా?

జ. ఇ.కోలై(ఈశ్చరీసియా కోలై)

30. కామా ఆకారంలో ఉండే బ్యాక్టీరియానేమంటారు?

జ. వైబ్రియా

31. బ్యాక్టీరియాలో కణకవచం కింద ఉండే నిర్మాణం?

జ. కణత్వచం

32. బ్యాక్టీరియాలో పరాన్నజీవిగా జీవించే వైరస్?

జ. బ్యాక్టీరియో ఫేజ్

33. బ్యాక్టీరియాపై ఉన్న పోగుల వంటి నిర్మాణాలు?

జ. కశాభాలు

34. బ్యాక్టీరియాలోని కశాభాలు దేనితో నిర్మితమయ్యాయి?

జ. ప్లాజెల్లిన్‌తో

35. బ్యాక్టీరియాలు గుంపులుగా ఉండడాన్ని ఏమంటారు?

జ. సహనివేశాలు

36. అననుకూల పరిస్థితుల్లో బ్యాక్టీరియాలు ఏర్పర్చుకొనే పెంకువంటి నిర్మాణాలు ?

జ. స్పోర్స్

37. బ్యాక్టీరియాలో కవాటాల ఉపయోగం?

జ. ఈదడానికి సహాయపడతాయి.